




**ఈ కథకు కథానాయకుడు వెర్రివాడు కాదు, అమాయకుడు కాదు, అతి తెలివైనవాడు కాదు, తెలివితక్కువ వాడుకాడు. భూత, భవిష్యత్ వర్తమాన కాలాలను చెప్పే జ్యోతిష్యుడు. ఈయనకి ఇదే వృత్తి కాదు. వ్యాపకానికి వ్యాపారం వుంది. దాంట్లో కొంత సంపాదించాడు కలిసొచ్చి. కాని కష్టపడి పైకి వచ్చాను అంటాడు తన చేదు అనుభవాలను, తను ఎలా పైకి వచ్చింది ముందరచెప్పిగాని జాతకం చెప్పడం మొదలెట్టడు.**

తను జాతకం చూపినవాళ్ళందరూ ఆప దలను పోగొట్టుకొని అదృష్టవంతులై పైకి వచ్చారు అంటాడు– పైకి రావడం మాట ఎలా వున్నా క్రిందకి పడకుండా చూడగలనూ అంటాడు కూడా అప్పుడప్పుడు. కొన్ని వ్రతాలు పూజలు చిత్ర విచిత్రాలుగా చేయిస్తాడు. అయితే అతను ఎవరి దగ్గర మంచి ప్రతిఫలం ఆశించడుగనుక అతని గురించి చెడుగా చెప్పరు. మీదుమిక్కిలి వచ్చినవారందరి కాఫీ, భోజన సదుపాయాలు, మర్యాదలు ఆయన ఇల్లాలు శ్రద్ధగా జరుపుతుంది గనుక తృప్తిపడ తారు. ప్రతి రోజు పొద్దుపోయే వరకు వాళ్ళ ఇల్లు చిన్నసైజు విజయవాడ బస్సుస్టాండ్‌లా వుంటుంది. ఎంతోమంది అధికారులు, అనధికారులు వస్తూ పోతూ వుంటారు. వచ్చినవాళ్ళందరూ తనకు ఆత్మీయులు, తన గురించి ఏదైనా చేస్తారు అంటాడు. ఈయన వాళ్ళ ఇళ్ళకు కూడా వెళ్ళి బహుమతులతో ఆశీర్వదించి వస్తే, వాళ్ళావిడ ఇంటెడు పని చేసి వస్తుంది. అసలు యింటిగల ఆవిడ వాకిళ్ళో కూచుని కాలు మీద కాలు వేసు కొని కబుర్లు ఆడుతుంటె ఈవిడ యింటిని శుభ్రపరచి మర్నాటి ఉదయానికి కావలసిన కాఫీ డికాషన్ కూడా వేసి వుంచా అని చెప్పి బయలుదేరుతుంతా యిల్లాలు – ఈయ నకు అదో ఆనందం, ఆవిడకు అదో తృప్తి.

కాలప్రవాహంలో ఇలా చాలా ఏళ్ళు గడిచి నాయి – రోజులన్నీ ఒక రకంగా వుండవు కదా! అందరికీ భవిష్యత్ చెప్పిన జాతకకర్తకు ఒక రోజు కష్టం వచ్చింది. అదుగో అక్కడ మొదలైంది కథ.

కథానాయకుడు ఎందరికో వాస్తు చూపి ఇల్లు కట్టించాడు. ఇల్లు కడతావ్ అని చెప్పి – అతను ఇల్లు కడితే గృహ ప్రవేశానికి వెళ్ళాడు. కానీ ఆయన కొన్న ఇంట్లో గృహ ప్రవేశం చెయ్యలేకపోయాడు. దానికి కారణం ఆ ఇంట్లో వున్నవాడు ఖాళీచెయ్యకపోవడ మేకాక ఎదురు కోర్టుకు వెళ్ళాడు. దానికి 14 ఏళ్ళు వచ్చేశాయి కూడా. ఇక ఈయన అద్దె ఇంట్లో కాపురం. ఇంటివారిది వేరే ఊరు. ఆ ఇల్లు సింధునాగరికతతో ఆర్యుల కాలంలో కట్టింది. ఒక ప్రక్క ఒరిగిపోయింది. ఎవరైనా "సార్ పడిపోతుంది ఏ అర్ధరాత్రో" అంటే "వాస్తు మంచిది. పడదు" అంటాడు. వర్షం పడితే ఇల్లు జీవనదిగా ప్రవహిస్తుంది. "అది అదృష్టం అలా ఈశాన్యంలో నీరు పారుతూ వుండాల" అంటాడు. అప్పుడు వాళ్ళ ఆవిడ ఆటకలా ఏర్పరచుకుని వంట చేస్తుంది. పిల్లలు పడవల మీద తిరుగుతూ వుంటారు. ఇక ఆ ఇంట్లో ఎలుకలు సరదాగా పందాలే సుకొని ఆడుకుంటూ వుంటాయి. ఆటలో భాగంగా సామాన్లు అటు, ఇటు మార్చడం కూడా జరుగుతుంది. ఖరీదైన బట్టలు అవి తిని మంచి పుష్టిగా కనిపిస్తాయి. బజారులో దొరికే మందులు ఏమీ వాటి మీద. పనిచె య్యవు. ఆ స్థాయిలో ఎదిగినాయి అవి. ఇది కూడా "ఆయన పట్టించుకోడు. ఏమి సార్!" అంటే "ఇంట్లో వినాయకుడు తన వాహ




వంపై తిరుగుతున్నాడు చూడండి" అంటాడు. అలా కాదు ఎలుక కనిపిస్తోంది అంటే మనది అజ్ఞాన నేత్రం అవుతుంది – ఆ ఇరకాటంలో పెడతాడు. – మనకెందుకులే అనుకోవడం తప్పనిసరి.

అయితే ఉన్న ప్లస్ పాయింట్ ఆ ఇల్లు మంచి సెంటర్‌లో వుంది. మీదుమిక్కిలి అద్దె తక్కువ కూడా. ఎప్పటికప్పుడు ఇంటివాళ్ళకు జాతకం చెపుతూ అద్దె పెంచకుండా దాటి స్తున్నాడు. తగిన సమయాలలో ఆయనగారి భార్య వాళ్ళకు సహకరిస్తోంది. ఆవిడ చేసిన పనులకు వాళ్ళు కృతజ్ఞతగా మాట్లాడలేకపో తున్నారు. అనుకోకుండా క్రింద వాటాలో వున్న వాళ్ళు వ్యాపార రీత్యా ఖాళీ చెయ్యడం జరిగినది. సెంటర్ అవడం మూలాన్న చాలామంది ముందుకొచ్చారు. డబ్బులు పరిచారు. ఎక్కువ డబ్బులు పరచినవారికి ఇచ్చారు. పైన కూడా బాగు చేయిస్తే ఇంత కంటే ఎక్కువ వస్తుంది అనే పాయింట్ లేవదీశాడు ఇంటి ఆవిడ వేలు విడిచిన మేనల్లుడు. ఆయన పేరు తిరుమలరావు. తిరుమలరావుగారి గురించి రెండు ముక్కలు చెప్పుకోవాలి. ఇంటావిడికి దగ్గర చుట్టం. ఆ ఊళ్ళో వున్న వాళ్ళ లెక్కాడొక్కా పరిశీలిస్తూ పలహాలు ఇస్తూ కాలక్షేపం చేస్తాడు. ఆ మనిషి 56 అక్షరాలతో మాట్లాడే ప్రయ త్నంలో మనకు 26 మాత్రమే వినిపిస్తాయి. కోపం వస్తే 13 మాత్రమే వినిపిస్తాయి. మాట అంత స్పీడ్. ఆ మనిషి మాటనే కాదు మనస్సు కూడా అర్థంచేసుకోవడం కష్టం. ఆయన మాట, మనస్సులను ప్రక్కకు పెట్టి ఊళ్ళో వాళ్ళు ఆయన వేసే లెక్కలను చూసుకొని పనిచేయించుకుంటారు. అందులో మాత్రం దిట్ట. ఈ మధ్యనే రెండుసార్లు హైదరాబాద్ కూడా వెళ్ళి వచ్చి అక్కడ ఎవరివో లెక్కలు చూసి పరిచేసి దానికి ప్రతిఫలంగా మంచి రివార్డు కూడా పొందాడు. అప్పటి నుంచి పాత కళ్ళజోడు తీసిపారేసి రోల్డ్‌గోల్డ్ కళ్ళ ద్దాలు పెట్టాడు. అప్పటి నుంచి తన కళ్ళు మరీ పెద్దవైనాయి. ఏదైనా చిటికలో చేస్తా అంటాడు. ఏదైనా మంచి విజయోత్సవాల మధ్య వున్న తిరుమలరావు ఈ కేసులో వేలుపెడతాను అన్నాడు – చేసేది లేక సరే అన్నది ఆవిడ వ్యవహారం నడవాలి కదా మరి.

ఏదైతేనే తిరుమలరావుగారు కథానాయకుడ్ని కలిసారు. అద్దె పెంచమన్నారు. "జాతకం చూస్తా మీది" అన్నాడు నాయకుడు. "వద్దు. పాయింటుకు రా" అద్దె విషయం అన్నాడు రెట్టించి. స్ట్రెయిట్‌గా అద్దె పెంచ మంటే పెంచి వుండేవాడు – జాతకం చూపించుకోమ అనేసరికి కోపం వచ్చింది నాయకుడికి. అద్దె పెంచను, ఖాళీ చెయ్యను అన్నాడు నాయకుడు. తిరుమలరావు దిక్కు తోచక వచ్చాడు. ఇప్పుడు ఆయన నోటి నుండి 26 అక్షరాలతో భాష ప్రవాహంగా తన్ను కొచ్చింది. ఇద్దరూ తారస్థాయికి వెళ్ళారు. ఖాళీ చెయ్యి.– చెయ్యను తుది మాటలుగా రూపొందాయి. పట్టుదల పెరిగింది. అదే సమయంలో ఒక రిటైర్డ్ అధికారి భోజనానికి అక్కడికివచ్చి వున్నాడు. ఆయన కలుగచే సుకొని ఇద్దరిని శాంత పరిచాడు. మధ్యవర్తి తనై యిద్దరిని ప్రశాంత వాతావరణంలోకి రమ్మని ఇద్దర్నీ శాంతపరిచాడు. కోపాలు, పట్టుదలల వల్ల పనులు సాధించలేము, పరి ష్కారాలు కుదరవు అని నీతిచంద్రిక విప్పి సోదాహరణగా చెప్పాడు. ఇద్దరూ తమ చెప్పిం దానికి ఓ.కే. అనాలని కొన్ని నియమనిబంధనలు బోధించి అద్దె పెంచే ఏర్పాటు చేశాడు. మధ్యలో నాయకుడు వాస్తు ప్రకారం కావల్సిన ఏర్పాట్లు అడిగాడు. తిరుమలరావు చేసేది లేక ఓ.కె. అన్నాడు. ఇద్దరూ కలిసారు కథ కంచికి అనుకునే టైంలో మరో మలుపు తిరిగింది మరునాడు. కథానాయకుడు సతీ సమేతుడై జాతక విహారానికి వెళ్ళివచ్చేటప్పటికి తిరుమలరావు పనివారు శ్రీవారి ఆజ్ఞ మేరకు వాస్తు రిపేర్లు ప్రక్కకు పెట్టి క్రింది భాగం వారి రిపేర్లు మొదలుపెట్టారు. ఆ పనులకు అడ్డం వచ్చిన నాయకుడి స్కూటర్‌ను ప్రక్కకు పడేశారు. వాళ్ళ పని జరగాలి కదా.

రాగానే స్కూటర్ కనిపించకపోయేసరికి కొంత కంగారు పుట్టింది. క్రింది వాటా వారిని విలదీస్తే ఈ ప్రక్క గదిలోనే వుంది అని చూపించారు. సరే అని వెనక్కి తిరిగి పైకి ఎక్కబోతుంటె క్రింది వాటావారు – "భవిష్యత్ తెలిసిన మనిషికి అంత కంగారు దేనికో" అని నవగా అవే మాటలు, ఆ మాటలకు ప్రక్కవారి నవ్వులు వినిపించాయి. చకచక పైకి వచ్చాడు. ఇంట్లో కూర్చొన్న జాత కాల వాళ్ళతో ఈ విషయం ప్రస్తావిస్తూ ఇలా జరిగింది ఇంటి విషయం అన్నాడు. వాళ్ళు ఆయన్ని మరింత ఎక్కేసారు. పోలీసు కేసు పెట్టండి అన్నారు. మీ కెందుకు మీ వెనక మేం వున్నాం అన్నారు. ఇంతలో ఫోన్‌లో ఆయనకు తెలిసిన మరో జాతకాల పోలీసు ఆఫీసర్ తన కూతురు పెళ్ళి సంబంధం తాలూకు జాతకం విషయం అడిగాడు. "మీ కూతురు జాతకం సంగతి చూస్తా. నా ఇంటి విషయం" అన్నాడు. "పోలీసు కంప్లైంటు పెడ్తే నేను చూసుకుంటా" అన్నాడు.

భోజనాల అనంతర సమావేశంలో ఆయన జాతకభక్తులు మీ కెందుకండి అని మరీ ఎక్కే సారు. కాగితం తీసి వ్రాసాడు అందులో ఒక ఆయన. ఆవేశంగా సంతకం చేశాడు నాయకుడు – పోలీసువారికి లొసుగు దొర కాలేగాని లాగడం బాగా తెలిసిన జాతి. అటు, ఇటు రెండు వైపులా మేసేసాడు. ఎస్.ఐ. "చూస్తున్నా" అన్నాడు. పెంచిన అద్దె పంపవద్దని, రెండవ గేటుకు కూడా తాళం వెయ్యమని ఆదేశించారు భక్తబృందం. భోజ నాల మీద భోజనాలు జరుగుతున్నాయి. రోజూ సందడి సందడిగా గడుస్తోంది. చిన్న ప్రతివాదు "తిత్తి తీస్తా" అంటూ కిళ్ళీలు





నములుతూ వెళ్ళిపోతున్నారు. ఈయనకు ఏ బాధా లేకుండా సాగిపోతోంది.

ఒకరోజు ఉదయం ఆ ఇల్లాలు గట్టిగా అరిచింది – ఏమిటో అని వెళ్ళి చూసాడు నాయకుడు. నీళ్ళ పంపులో వస్తున్న నీళ్ళను చూపించింది ఆవిడ. బురద బురదగా వస్తున్నాయి. నువ్వేం కంగారు పడకు అని తెలిసిన ఆఫీసరుకు ఫోన్ చేశాడు. ఆయన లేడు అన్నాడు ఆయన పి.ఎ. రాగానే విషయం చెప్త అన్నాడు. అలాగే అన్నాడు పి.ఎ. రెండు రోజులు ఫోన్ల మీద ఫోన్లు చేశాడు. ఎప్పుడు చేసినా "లేదు" అనే సమాధానంతో విసిగి తనే స్వయంగా ఆయన ఇంటికే వెళ్ళాడు. క్యాంప్‌కి వెళ్ళారు అని వాళ్ళ ఆవిడ సమాధానం చెప్పింది. ఆయన లోపల వుండగానే మరొకరి దగ్గరికి, మరొకరి దగ్గరకు తిరిగాడు. ఫలితం శూన్యం. చేసేది లేక తనే స్వయంగా వర్క్‌ర్స్‌ని పిలిపించాడు. వాళ్ళు చూసి డ్రైనేజి గొట్టం, పైపుగొట్టం రెండూ చిల్లులు పడి తద్వారా ఆ నీరు పైకి ప్రవహిస్తోంది అన్నారు. పైపు లైను మార్చాలి అన్నారు. ఓ.కె. పైపులు మార్చండి. ఇదే సరియైన ముహూర్తం అన్నాడు. వాళ్ళు మార్చడానికి సంసిద్ధులైనారు. క్రింది భాగంవాడు గట్టిగా అరుస్తూ నలుగురితో సహా వచ్చి ఇంటివారి పర్మిషన్ లేందే లోపల పైపులు మార్చడానికి వీల్లేదు అన్నాడు. మాటా మాటా పెరిగింది. పని జరగలేదు. ఇంటి ఆవిడకు ఫోన్ చేస్తే లేరు అనిపించాడు తిరుమలరావు. ఇంత కాలం గడుపులో వున్న పగ పైకి తీసాడు. ఇదే సరైన టైం – లెక్కలు కట్టి జమచూపించాడు వాళ్ళ వాళ్ళకి. జమ లాభంగా వుంది అందరికి. సెంటిమెంట్స్, జాతకాలు ప్రక్కన పడేయ్యండి అని జీవితంలో అన్ని అక్షరాలు వినిపించేలా చెప్పాడు. తను కృష్ణుడై సారథ్యం వహిస్తానని, ఆ దుష్ట రాక్షస గురువును బయటకుపంపుతానని భీష్మ ప్రతిజ్ఞ చేశాడు. తను మొదటి ఎత్తుగా రౌడీలను ప్రయోగించాడు. ఎందుకంటె ముందర నాయకుడు పోలీసుల దగ్గరకు వెళ్ళాడు కాబట్టి. ఇది సరైన చదరంగపు ఎత్తు ఇల్లు ఖాళీచేయించాలి అంటె, రౌడీల ద్వారా స్వాధీనమైన అద్దె ఇళ్ళు ఉదాహరణలతో వివరించాడు. తిరుమలరావు ఎత్తుకు రౌడీలు రంగంలో దిగి బెదిరించారు. ఇంటి ముందు జీలు వెలిగించారు. దిక్కుతోచని స్థితి అయింది నాయకుడికి. అంతవరకు ఇంట్లో చేరే జాతక భక్తులు ఈ పరిస్థితి తెలుసుకొని సలచబడ్డారు. ఎవరి దగ్గరికి వెళ్ళినా రేపు రా మాపు రా అంటున్నారు. ఎస్.ఐ. కూడా ఇప్పుడు పోలీసు భాషలో మాట్లాడుతున్నాడు. ఇది సివిల్, క్రిమినల్ కాదు అంటూ లా పాయింట్ చెపుతున్నాడు. నీళ్ళు లేని ఆ ఇంటి మీద వరుణ దేముడు కరుణించాడు. ధారాపాతంగా వర్షించాడు. ఇంటావిడ మంచానికి అతుక్కుంది.

చేసేది చెయ్యగలిగినది ఒక్కటే అనిపించింది నాయకుడికి. తన జాతకం తీసి చూసుకున్నాడు. లోపం లేదు. వాళ్ళ ఆవిడ జాతకం చూసాడు. శని కనిపించాడు. అందుకే ఈ చికాకు. అర్థమైపోయింది. దీర్ఘంగా గదులు, ఆవిడ వేడెక్కిన చేతులు మార్చి మార్చి చూస్తున్నాడు. ఇంతలో చుట్టపు చూపుగా వచ్చాడు వాళ్ళ బంధువు చలపతి. పరిస్థితి గమనించి, చక్కబడేంతవరకు వాళ్ళ ఇంట్లో వుండమని ఆహ్వానించాడు. మొదట రానన్నాడు. మంచో చెడో అక్కడే వుండి తేల్చుకుంటా. నా జాతకం గట్టిది అన్నాడు. నా స్నేహితులు నీరులు. రేపటికి గంగను తీసుకొస్తారు. ముహూర్తం పెట్టాను అన్నాడు. వాస్తవానికి రండి అని బ్రతిమాలాడు. "సరే ఫో నీ యిల్లు పావనం చేస్తా" అదుగో అలా అని వాళ్ళ యింటికి చేరాడు. తిరిగి తన ప్రయత్నం కొనసాగించాడు నీళ్ళ కోసం. రోజు రోజుకు ఉచ్చు బిగిస్తోంది. పని జరగడం లేదు నాయకుడికి. చుట్టం చలపతి నేను సహకరించనా అడిగాడు. వద్దు అన్నాడు. రౌడీలను మరింత ఉసికొల్పాడు. మరో పావును ముందుకు కదుపుతూ తిరుమలరావు. అన్ని రంగాలతో సత్‌సంబంధం వున్న చలపతి ఒకరి ద్వారా ఈ విషయం తెలిసింది. రెండవది వారు చలపతి ఇంట్లో వుండడం వల్ల రౌడీలు ముందుకు కదలలేక పోతున్నారు. ఇక తను రంగప్రవేశం చేస్తేకాని పని పూర్తి అవదు. లేకపోతే శాల్తేకే ప్రమాదం వస్తోందని నాయకుడ్ని హెచ్చరించాడు – చలపతి జాతకం చూసాడు నాయకుడు – నీకు కార్యదక్షత యోగం వుంది. నా యోగానికి సరిపోతుంది. నీ జాతకం నీకు పనికి రాదు పరులకు ఉపయోగిస్తుంది అని ఇంకా ఇంకా ఏదో చెపుతున్నాడు. చెయ్యి విదిలించుకొని రంగంలోకి దిగి తన ఆర్మీ బంధువు రాజేశ్వర్రావుకు ఫోన్ చేసి సహకరించమన్నాడు. స్నేహమే ఊపిరిగా తీసుకునే రాజేశ్వరరావు వెంటనే రౌడీలను నోరు మూయించాడు. వీధిలో వుండే గొట్టం మార్చి నీళ్ళు వచ్చేట్టు చేసాడు. పూర్తిగా బాగుపడాలి అంటే క్రింది పాటాలో వున్న గొట్టాలు మార్చాలి అన్నారు. ఇప్పుడు మెల్లకన్ను అయింది. నాయకుడికి ధైర్యాన్ని ఇచ్చింది. రాజేశ్వరరావును అక్కడ చూపేటప్పటికి క్రింది నాటావాడు కూడా దారిలోకి వచ్చాడు. ఇంటివారు అభ్యంతరపెడుతున్నారు. వాళ్ళు ఒప్పకుంటే తనకు



26.7.96 ఆంధ్రజ్యోతి వారపత్రిక



# చమట నీరు మంచి గంధమా?!

ప్రియురాలి చమట ప్రియుడికి మంచి గంధంగా అనిపించవచ్చేమో గాని, నిజానికి మంచి గంధం కాదు కదా, పిచ్చి గంధానికి కూడా సరితూగదు.

మనం రోజూ ఉదయాన్నే నిద్ర లేచిన దగ్గర నుండి రకరకాల వ్యక్తుల్ని కలుస్తూ వుంటాం. కొందరితో అలా మాట్లాడి వెళ్ళిపోతే, కొందరితో గంటల తరబడి కూర్చోవాల్సి వస్తుంది. అలాంటి సమయాల్లో మనం మాట్లాడే వ్యక్తి దగ్గర నుండి 'చమట వాసన' వస్తుంటే మనకి ఇబ్బందిగా వుంటుంది. కాని, అతనితో ఈ విషయాన్ని చెప్పలేం. భరించాలి.

## చమటవాసన ఎందుకొస్తుంది?

—అని ప్రశ్నించుకుంటే, సమాధానం వచ్చినా, పూర్తి చికిత్స మాత్రం లేదంటున్నారు వైద్య శాస్త్రజ్ఞులు.

మన శరీరంలో రెండు కోట్ల వరకు స్వేద గ్రంధులు వుంటాయి. ఇవి 3.5 లీటర్ల చమటను ఉత్పత్తి చేయగల కెపాసిటీని కలిగి వుంటాయి. చమటలో ఎక్కువగా నీరు, ఉప్పు వ్యర్థ పదార్థాలు వుంటాయి. ఇవి వాసనలు కలుగజేస్తాయి. ఈ చమట ఎక్కువగా చంకల్లోను, తొడలమీద, వీపు ప్రాంతంలో ఏర్పడుతుంది. ఈ చమట కొందరిలో ఎక్కువగా వుంటే, కొందరిలో అతి తక్కువగా వుంటుంది.

మానసిక వత్తిడికి గురైనప్పుడు చమట ఎక్కువగా పడుతుంది. చమట వాసన విపరీతంగా ఉన్నవారు వెంటనే డాక్టర్ వద్దకు వెళ్ళడం శ్రేయస్కరం

## జాగ్రత్త పడటం ఎలా?

* షవర్ కింద అని, మామూలుగా గాని రోజూ రెండుసార్లు స్నానం చేయాలి. ముఖ్యంగా ఎక్సర్‌సైజ్ తరువాత స్నానం చేయాలి.
* చంకల్లోని వెంట్రుకలను తీసివేయాలి. లేకుంటే చమట నిలువ వుండి వాసన వస్తుంది.
* సెంట్ గాని, టాల్కం పౌడర్ గాని చాలినంత మాత్రమే వాడాలి. ఎందుకంటే ఇవి చమటలోని బాక్టీరియాని అలానే వుంచుతుంది.
* ఎక్కువగా చమట పడుతుంటే, చమటని నివారించే మెడికేటెడ్ పౌడర్లు వాడాలి.
* రోజూ ఉతికిన బనీను, అండర్ వేర్స్ వాడాలి.
* వదులు దుస్తులు ధరించాలి.
* కాటన్ అండర్‌వేర్లు మంచివి. చమటను పీల్చే శక్తి నైలాన్ కంటే కాటన్‌కే ఎక్కువ.

ఈ జాగ్రత్తలు పాటిస్తే చమట వాసనను చాలావరకు దూరం చేయవచ్చు.

అభ్యంతరం లేదు అన్నాడు. ఇది తెలిసిన తిరుమలరావు మరో ఎత్తుగా ఈసారి పోలీసులను ప్రయోగించాడు. మరికొంత ఎర వేసాడు. ఈసారి ఎస్.ఐ. తను కేవలం బెదిరించగలను. అంతకు మించి నేను ఏమీ చెయ్యలేను. కారణం చలపతి–రాజేశ్వరరావు వారివెనుక వున్నారు. ఇప్పటికే ఇది పై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళారు. ఏదైనా అయితే నా ఉద్యోగానికే ముప్పు అన్నాడు. మరో పది వందలతో బెదిరించడానికి అంగీకారం కుదిరింది. చలపతి–రాజేశ్వరరావు లేని సమయంలో గట్టిగా బెదిరించాడు ఎస్.ఐ. తత్ఫలితంగా మళ్ళీ కథ మొదటికొచ్చేసింది. మళ్ళీ కథానాయకుడ్ని సమావేశపరచి దీని వెనుక ఎవరు వున్నది కనిపెట్టి నాయకుడితో సహా తిరుమలరావు ఊరికి బయలుదేరి వెళ్ళారు. ఆ ఊళ్ళో చలపతి పలుకుబడితో అన్ని ఏర్పాట్లు జరిగినాయి. ఉభయులకు తెలిసిన రామయ్యగార్ని మధ్యవర్తిగా ఏర్పాటుచేశారు. రామయ్యగారు ఉభయులను కూర్చోపెట్టి సమస్యను పరిష్కరించారు. చలపతి లౌక్యం, రాజేశ్వరరావు వ్యవహార దక్షత ఒక ప్రక్క అయితే, తిరుమలరావు పావులను కదపలేక రాజీకిరాక తప్పలేదు. నాయకుడ్ని కూడా తగిన రీతిలో మందలించడం జరిగింది. సమస్యలకు పరిష్కారం పట్టుదలలు కావు – రౌడీలు, పోలీసులు తీర్చలేరు. మీరు ఉభయులు ఒక నిర్ణయానికి రావాలి అని నీతివాక్యం చెప్పి అందరికి ధన్యవాదాలు చెప్పి బయలుదేరారు చలపతి, రాజేశ్వరరావులు.

కారులో నాయకుడు జాతకాల గురించి రెచ్చిపోయి మాట్లాడాడు. అసలు నా జాతకానికి ఎదురు లేదు. నేను చేయించిన వ్రతాలు, పూజలు వృథా కాలేదు అన్నాడు. వాస్తు వల్ల జాతీయంగా, అంతర్జాతీయంగా రాబోయే మార్పులు చెప్పాడు. తనకు ఈ విషయం ఇలా జరుగుతుందని ముందే తెలుసునని. ఇదంతా శని ఫలితమని. శివుడంతటివాడు చెట్టు తొర్రలో దూరిన పౌరాణిక కథను ఉదాహరణగా చెప్పాడు. మీరంతా నాకు జాతక రీత్యా ఋణపడి – మీ ఋణం తీర్చుకున్నారు. ఇప్పటికైనా నమ్మండి. జాతకాలు అంటూ ఏదో ఏదో చెపుతున్నాడు. అంతేగానీ మానవ ప్రయత్నం గురించి అప్పుడు కూడా ఆలోచించలేదు.

ఎందుకంటె అతడు నాయకుడు కదా.